రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సన్మానం

మొగుళ్లపల్లి, డిసెంబర్ 23 : సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మండలంలోని విద్యార్థులు ఉడుత రోహిత్, అప్పం విద్యాకర్, ఎండీ ఫయాజ్, గాజునవేణి హర్షిత్, గుడిమల్ల శివచరణ్, గండు వైష్ణవి, జీ దివ్య, ఏ శ్రీనిధిని సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ రఫీ, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, హెచ్ఎం విజయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన షటిల్ ప్రీమియర్ లీగ్

గణపురం, డిసెంబర్ 23 : మండలంలోని సీతారాంపూర్‌లో వన్ వర్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 టోర్నమెంట్ సోమవారం ముగిసింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై విజేత జట్టుకు రూ.10వేలు, రన్నరప్ జట్టుకు రూ.5వేల చెక్కుతో పాటు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వర్‌రావు, నాయకులు మార్నేని ఉపేందర్‌రావు, సుంకరి సుధాకర్ రెడ్డి, దోమల రాజయ్య, బొల్లెడ్ల ప్రభాకర్ రెడ్డి, పిడిశెట్టి దేవేందర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సౌమ్య

వెంకటాపూర్, డిసెంబర్ 23 : మండల కేంద్రంలోని మైనార్టీ కళాశాల విద్యార్థిని కే సౌమ్య రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వందన తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన సౌమ్య హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సౌమ్యను ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ నవ్య, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

వాజేడు, డిసెంబర్ 23 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలు అపార్‌లో నమోదు చేయాలని ఎంఈవో తేజావత్ వెంకటేశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యుడైస్ ప్లస్‌కు కొనసాగింపుగా ఈ అపార్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో శిక్షకులు పోరిక రవికుమార్, ఉపాధ్యాయులు సోయం ఆనందరావు, కొట్టెం సునీత, శ్రీనివాసరావు, జయేందర్, స్వప్న, సంధ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికేట్స్ పోయినవి

నేను S.రాధాకృష్ణ నా ఆఫీస్ బచ్చన్నపేటకు వెళ్లేటప్పుడు నా ఒరిజినల్ ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్ లు,మెమోస్ (SSC, ఇంటర్, BTech, MBA) మరియు ఇండియన్ పాస్ పోర్ట్ అన్నీ పోయినాయి. ఎవరైనా దాన్ని కనుగొంటే, దయచేసి తెలియచేయగలరు.
S.రాధాకృష్ణ,ph: 9989299567

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఇడిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ములుగు కలెక్టర్ దివాకర టీఎస్

తాడ్వాయి, డిసెంబర్ 23 : మండలంలోని కొండపర్తిలో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న షెడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ములుగు కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. గిరిజన మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.18లక్షలతోకొండపర్తిలో టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ షెడ్‌తో పాటు కమ్యూనిటీ హాల్ షెడ్‌ను నిర్మిస్తున్నారు. సోమవారం కలెక్టర్ పనుల పురోగతిని అధికారులతో పాటు కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని, పురోగతి వివరాలను తనకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ ఈఈ వీర భద్రం, డీఈఈ ప్రశాంత్‌రెడ్డి, ఏఈ రాము ఉన్నారు.

ప్రజావాణిలో 39 వినతుల స్వీకరణ

ములుగురూరల్ : ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి 39 వినతులను అదనపు కలెక్టర్ సంపత్‌రావుతో కలిసి కలెక్టర్ టీఎస్ దివాకర స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని జీపీల్లో క్షేత్ర స్థాయిలో చేపట్టే సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. ఈ నెల చివరి వరకు సర్వేను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కాగా, ములుగు మండలంలోని కాసిందేవిపేట జీపీ పరిధిలో ఉన్న రామయ్యపల్లి గ్రామాన్ని నూతన జీపీగా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. భూక్యా అమర్‌సింగ్, బదావత్ రవికుమార్, గుగులోత్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ములుగురూరల్ : వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ దివాకర

భూపాలపల్లి జిల్లాలో..

భూపాలపల్లి రూరల్ : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అందించిన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి 32 దరఖాస్తులు వచ్చాయని, పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించుకొని త్వరగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో మంగిలాల్ పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌లో..

ఏటూరునాగారం : ఐటీడీఏలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పలువురు గిరిజనులు పాల్గొని వినతులు సమర్పించారు. డీడీ పోచం వినతులు స్వీకరించారు. ఏపీవో రాజ్‌కుమార్, ఎస్‌వో సురేశ్‌బాబు, ఏఏపీవో సంతోష్, డీటీలు అనీల్, కిశోర్, జేడీఎం కొండల్‌రావు, ఏఈ ప్రభాకర్, ఎన్‌హెచ్ఎం మేనేజర్ మహేందర్, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్, జియాలజిస్టు కిశోర్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి : ఎస్పీ

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 23 : వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సరైన విచారణ జరిపి, న్యాయం చేయాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 16 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలు ఓపికగా విన్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూతగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగను పట్టుకున్న గ్రామస్తులు

మొగుళ్లపల్లి, డిసెంబర్ 23 : తాళం వేసి ఉన్న ఇంట్లో ఓ దొంగ చొరబడి దొంగతనం చేస్తుండగా గ్రామస్తులు పట్టుకుని, దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మండలంలోని మొట్లపల్లిలో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మొట్లపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి తన తల్లిదండ్రులు ఊరు వెళ్లడంతో రోజువారీలా ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లాడు. పనులు ముగించుకొని సాయంత్రం వచ్చే సరికి ఇంటి తాళం తీసి ఉండడం గమనించి, ఇంట్లోకి వెళ్లి చూడగా ఓ గుర్తు తెలియని వ్యక్తి బీరువా తీసి దొంగతనానికి పాల్పడుతున్నాడు. గమనించి వెంటనే దొంగను పట్టుకొని గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి దొంగను బంధించి దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

టాటా ఏస్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

చిట్యాల, డిసెంబర్ 23 : మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి(సి) గ్రామం వద్ద సోమవారం సాయంత్రం టాటా ఏస్ వాహనం ఢీకొని గ్రామానికి చెందిన పుల్ల సదానందం తీవ్రంగా గాయపడ్డాడు. రేగొండ మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన ఓ డ్రైవర్ తన టాటా ఏస్ వాహనంలో కూలీలను టేకుమట్ల మండలానికి తీసుకెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వెంకట్రావుపల్లి(సి), మోడల్ స్కూల్ మధ్యలో అటుగా వెళుతున్న సదానందాన్ని ఢీకొట్టాడు. తీవ్రగాయాలైన సదానందాన్ని ముందుగా మండల కేంద్రంలోని సివిల్ దవాఖానకు తీసుకెళ్లి, ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. సదానందం కాలు విరిగిందని, తలకు తీవ్రగాయాలై పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ నూతన కమిటీ ఎన్నిక

ఉపేందర్, అధ్యక్షుడు

శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి

ఏటూరునాగారం, డిసెంబర్ 23: తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక గిరిజన భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుడుందెబ్బ 9వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రెండో రోజు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా వట్టం ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా కబ్బాక శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కొమురం శేషయ్య, కొమురం ప్రభాకర్, గంట సత్యం, గుంపిడి వెంకటేశ్వర్లు, గంజి రాజన్న, మల్లెల రాము, ధనసరి రామ్మూర్తి, వట్టం కన్నయ్య, కార్యదర్శులుగా పూనెం బాలకృష్ణ, చింత కృష్ణ, వర్ష శ్రీనివాస్, బూర్క యాదగిరి, రామినేని సురేందర్, ప్రచార కార్యదర్శులుగా గొందినాగేశ్, పూనెం శ్రీనువాస్, బచ్చల ఎర్రయ్య, పాయం జానకీ రమణ, మడకం చిట్టిబాబు, కోశాధికారిగా అర్రెం నారాయణ, సాంస్కృతిక కార్యదర్శిగా దుబ్బ రాజును ఎన్నుకున్నారు. అలాగే, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సిడం జంగుదేవ్, ప్రధాన కార్యదర్శిగా యాప అశోక్, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా మైపతి వీనారాణి, ప్రధాన కార్యదర్శిగా కొమురం లక్ష్మీ కాంతను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఏర్పాటు అనంతరం పలు తీర్మానాలు చేశారు. ఎస్టీ వర్గీకరణ కోసం ఆదివాసీ పరివర్తన యాత్ర ఫిబ్రవరి నుంచి చేపట్టాలని, వరంగల్‌లో ఏప్రిల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని తీర్మానం చేసినట్లు సంఘం జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య తెలిపారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కోకన్వీనర్ యాసం రాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వట్టం జనార్దన్, చందా మహేశ్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్ష, కార్యదర్శులు సువర్ణపాక వెంకటరత్నం, చీమల శివకుమార్, దుగ్గారపు వీరభద్రం, చింత వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

ములుగురూరల్, డిసెంబర్ 23 : దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ములుగులోని డీడబ్ల్యూవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి కొల్లు నర్సమ్మ, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షుడు బిల్ల మహేందర్ హాజరై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పంచకపు శ్రీనివాస్, కోశాధికారిగా తీగల రజిత, ఉపాధ్యక్షుడిగా పెద్దబోయిన శ్రీనివాస్, కార్యదర్శిగా సీహెచ్ లక్ష్మయ్య, వెంకట నరేశ్, కార్యదర్శిగా పఠాన్ ఆస్మాబేగం, రాంరెడ్డి ఎన్నికయ్యారు.

దాతల సహకారంతో కాలేజీలో మధ్యాహ్న భోజనం

గోవిందరావుపేట, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన విద్యావేత్త(ఎన్ఆర్) వీర పనేని డాంగే సహకారంతో మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. సోమవారం తహసీల్దార్ సృజన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. మండలంలోని రైస్ మిల్లర్స్ రామకృష్ణ, సతీశ్, దేవరపల్లి శేఖర్‌రెడ్డి సైతం సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దాత వీరపనేని లక్ష్మీ, సోమారెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అడివికి నిప్పు పెట్టొద్దు'

వాజేడు, డిసెంబర్ 23 : అడవికి నిప్పు పెడితే అందులో నివాసం ఉంటున్న అడవి జంతువులు, వివిధ రకల జీవరాశుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఫారెస్ట్ ఆఫీసర్ నాగమణి అన్నారు. మండలంలోని పూసూరు అటవీశాఖ సెక్షన్ పరిధిలోని మండపాకలో సోమవారం అడవికి నిప్పు పెడితే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. చీపుర్ల సేకరణ కోసం వెళ్లే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

దిశ సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ములుగురూరల్, డిసెంబర్ 23 : జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అకింత భావంతో పనిచేయాలని రాష్ట్ర మంత్రి సీతక్క సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం నిర్వహించారు. మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, కలెక్టర్ టీఎస్ దివాకర్, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, డీఎఫ్‌వో రాహుల్‌కిషన్‌జాదవ్, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌తో కలిసి మంత్రి హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రగతి పనుల్లో లక్ష్యాలకు సంబంధించి పథకాల పురోగతిపై సమీక్షించారు. వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలువాలన్నారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంతో పాటు అడవులను రక్షించుకోవడమే ధ్యేయంగా ఆయా శాఖల అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై అంచనాలు తయారు చేసి సమర్పిస్తే కేంద్రం నుంచి విధులు తేవడానికి సహకరిస్తానని తెలిపారు. ఏజెన్సీ మండలాల్లో ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి మంత్రి సీతక్క చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సీఎం కప్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మంత్రి సీతక్క, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ట్రాక్ షూట్స్ అందించారు. అలాగే, కలెక్టరేట్‌లో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారిని సన్మానించి, బహుమతులు అందజేశారు. జిల్లా కేంద్రంలోని లీలాగార్డెన్‌లో జరిగిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో కూడా మంత్రి సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్, మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, పాస్టర్లు పోగుల సుదర్శన్‌రావు, రవిఐజయ్య, పాల్, అశోక్ పాల్గొన్నారు.

బ్లాక్ బెర్రి ఐలాండ్‌ను సందర్శించిన మంత్రి

తాడ్వాయి : మండలకేంద్రంలోని మొండ్యాలతోగు సమీపంలోని ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన బ్లాక్‌బెర్రీ ఐలాండ్‌ను ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్రతో కలిసి సోమవారం రాత్రి మంత్రి సీతక్క సందర్శించారు. ములుగు ప్రాంతంలో పర్యాటకుల కోసం అద్భుతమైన ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు.

నిరుద్యోగులకు సింగరేణి ఉపాధి కల్పించాలి

ఆవిర్భావ వేడుకలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ఆవిర్భావ వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 23: సింగరేణి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని కృష్ణకాలనీ అంబేద్కర్ స్టేడియంలో భూపాలపల్లి సింగరేణి ఆధ్వర్యంలో సోమవారం 136వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి సింగరేణి జీఎం ఏ రాజేశ్వర్‌రెడ్డి హాజరై సింగరేణి జెండాను ఆవిష్కరించారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 16 స్టాల్స్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కార్మికులు కష్టపడి పనిచేసి సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్నారన్నారు. భూపాలపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓసీల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. సింగరేణి నిధులను కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం ఉపయోగించాలన్నారు. నూతన గనుల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జీఎం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది వచ్చిన లాభాల్లో 33 శాతం ఉద్యోగులకు చెల్లించినట్లు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటి వరకు 30.64 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 22.60 లక్షల టన్నులు సాధించామని చెప్పారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలు, ముగ్గులు, గృహ ఆలంకరణ పోటీల్లో విజేతలు బహుమతులు అందజేస్తామని తెలిపారు. సింగరేణి పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి మారుతి, ఎస్‌వోటుజీఎం కవీంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రీ క్రిస్మస్ వేడుకలు

కృష్ణ కాలనీ : భూపాలపల్లి మంజూరు నగర్‌లోని కల్వరి సువార్త చర్చిలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి టీ శైలజ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ప్రహరీ నిర్మాణానికి రూ.7.50 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు విజయలక్ష్మి, అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, క్రిస్మస్ వేడుకల కమిటీ సెక్రటరీ బల్దూరి తిరుపతిరావు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ నెరవట్ల కమల, పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజవీరు, పాస్టర్లు రాజ్ కుమార్, మనోహర్, జాన్ రమేశ్, మోరే రాజు, నాయకులు థామస్, కప్పల రాజేశ్, సుఖేశ్, రవిపాల్, కిరణ్ పాల్గొన్నారు.

మూడు జీపీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

కాటారం, డిసెంబర్ 23 : మండలంలో ప్రస్తుతం 24 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా మరో మూడు జీపీల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. మండలంలోని రేగులగూడెం పంచాయతీ పరిధిలోని గోపాలపూర్, దేవరాంపల్లి, దామెరకుంట జీపీ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామాలను నూతన పంచాయతీలుగా మార్చేందుకు గతంలో ప్రతిపాదించారు. ఈ మేరకు ప్రభుత్వం సమగ్ర వివరాలు అడగడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి ఆయా గ్రామాల జనాభా, ఓటర్ల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు, ఇతర అంశాలపై నివేదికలను సమర్పించారు. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

'వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ఇవ్వాలి'

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 23 : వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ఇవ్వాలని ఉమ్మడి వరంగల్ జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రకాశ్‌చారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రకాశ్‌చారి హాజరై మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు సీహెచ్ సదానందం, జీ సాంబయ్య, పీ శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, రవీందర్‌రావు, మాధవ రావు, ఎల్ సత్యనారాయణ, ఏ చంద్రమౌళి, ఎస్‌కే హాసన్ పాల్గొన్నారు.

మంత్రికి తెలియకుండా సిమెంట్ కంపెనీ ఎలా వస్తది?

- **దళిత, గిరిజన భూములు తిరిగి అప్పగించాలి**
- **రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు**
- **బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి**

మహదేవపూర్ : మాట్లాడుతున్న కేదారి గీతాబాయి

మహదేవపూర్, డిసెంబర్ 23 : పలిమెలలో మంత్రి శ్రీధర్‌బాబుకు తెలియకుండా సిమెంట్ కంపెనీ ఎలా వస్తదని బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దళిత, గిరిజన భూములు తిరిగి అప్పగించాలని, రైతులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటాల కోసం పలిమెలలో దళిత, గిరిజన రైతుల భూములు లాక్కోవడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే రైతుల పేరిట తిరిగి పట్టాలు చేయించాలని డిమాండ్ చేశారు. అగ్ర నాయకుడిగా చలామణి అవుతున్న మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబుకు అసైండ్ భూమి ఎలా వచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో మహదేవపూర్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు చిలుక సునీత, ఎల్కేశ